# మనం ఖమ్మం



భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం । 28 । ఏప్రిల్ । 2023 । పేజీలు : 6


# దేశానికి దిక్సూచి తెలంగాణ

- కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారు
- దేశంలో గుణాత్మకమైన మార్పు అనివార్యం
- కేసీఆర్ పాలనకు బ్రహ్మ రథం
- పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో

**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం, ఏప్రిల్ 27 (మనం బ్యూరో) :** సీఎం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణా భవన్ లో గురువారం జరిగిన బీఆర్ఎస్ ప్రతినిధుల సభలో పార్టీ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. అంతకముందు సీఎం కేసీఆర్ తో కలసి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో కూడా నామ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ దేశానికి బీఆర్ఎస్ పార్టీనే దిశ దశ అవుతుందని పేర్కొన్నారు. స్వరాష్ట్ర తెలంగాణా పాలనలో తొమ్మిదేళ్లలో అన్ని రంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధిని సాధించి, దేశానికే డిక్సూచి గా మారమని అన్నారు.రైతు బంధు, రైతు భీమ, ఉచిత విద్యుత్, దళిత బంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,ఆసరా పెన్షన్లు వంటి ఎన్నో ఆదర్శవంతమైన పథకాలతో తెలంగాణా ఖ్యాతి దేశం నలుమూలల వ్యాపించిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇంత పెద్ద ఎత్తున జరిగిన అభివృద్ధిని గుర్తించిన దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ,దేశంలో సమూల మార్పు కేసీఆర్ తోనే సాధ్యమని అన్నారు. దేశంలో గుణాత్మక మార్పు సాధించే దిశగా బీఆర్ఎస్ ఉద్యమ స్ఫూర్తితో పురోగ మిస్తుందన్నారు. వృధాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశంలో ప్రతి ఎకరాకు సాగునీటినందించేందుకు బీఆర్ఎస్ కృషి చేస్తుందని అన్నారు.50 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృధాగా పోతున్నా దేశ పాలకులు తమాషా చూస్తున్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో ఉచిత విద్యుత్ అమలు చేసే విధంగా నూతన విద్యుత్ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని బీఆర్ఎస్ ప్రతినిధుల సభ తీర్మానించిందని నామ నాగేశ్వరరావు తెలిపారు..



బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్‌తో ఉమ్మడి జిల్లా నేతలు. చిత్రంలో మంత్రి పువ్వాడ, సీనియర్ ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య, ఎంపీలు గాయత్రి రవి, బండి పార్థసారధిరెడ్డి, ఎంఎల్సి తాతా మధు, ఎంఎల్ఏలు రాములు నాయక్, కందాల ఉపేందర్‌రెడ్డి,

# చదువుతోనే అభివృద్ధి సాధ్యం

**– జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం, ఏప్రిల్ 27 (మనం బ్యూరో) :** చదువుతోనే అభివృద్ధి సాధ్యమని ఎంచుకున్న రంగాలలో నైపుణ్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. గురువారం ఖమ్మం నగరం టేకులపల్లి మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. శిక్షణ పొందుతున్న విద్యార్థినిలతో కలెక్టర్ మాట్లాడి ప్రాంగణంలో పొందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. శిక్షణకు సంబంధించిన ప్రశ్నలు అడిగి విద్యార్థినిల నుండి సమాదానాలు రాబట్టారు. వారు చెప్పిన సమాదానాలతో సంతృప్తి చెందారు. నర్సింగ్, కంప్యూటర్, టైలరింగ్లలో వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్న విద్యార్థులకు జిల్లా ప్రాంగణం అధికారి సమకూర్చిన పుస్తకాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీకు అందించిన పుస్తకాలను ప్రతిరోజు చదవాలని వాటిలోని పరిజ్ఞానాన్ని పెంపొందించుకొవాలన్నారు. ఉన్నతంగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని, ఇక్కడ కల్పిస్తున్న సౌకర్యాల నడుమ ఆహ్లాదకర వాతావరణంలో వృత్తి శిక్షణలో నైపుణ్యం సాధించడం ద్వారా ఉపాధి అవకాశాలు సులభతరమవుతాయన్నారు. టైలరింగ్లో చక్కని ప్రావిణ్యత కనబరిచిన విద్యార్థులకు అత్యాధునిక కుట్టుమిషన్లు అందిస్తామని, కంప్యూటర్ కోర్సులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో ఇద్దరికి ల్యాప్టాప్స్ బహుమతిగా ఇస్తామని విద్యార్థినిలను ఉత్తేజపరిచారు. అదేవిధంగా నర్సింగ్ విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్థాయని చెప్పారు. మన జిల్లాకు వైద్య కళాశాల మంజూరు అయిన సందర్భంగా నర్సింగ్ కోర్సు అభ్యసించిన విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయని వారి ప్రతిభ ఆధారంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు చేపడతామని తెలిపారు.



ఏ.ఎన్.ఎమ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలోని అన్ని గదులను, ఆవరణను పరిశీలించి పచ్చదనం. పరిశుభ్రత, రిసెప్షన్ కౌంటర్, షోకేసుల నిర్వహణ పట్ల ప్రాంగణం అధికారిని కలెక్టర్ అభినందించారు. ఇదే తరహాలో ప్రాంగణంను అభివృద్ధి చేయాలని, మరిన్ని కొత్త కోర్సులను తీసుకురావాలని, దానికి అసవరమైన సహాయ సహాకారాలు తప్పకుండా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రాంగణం అధికారి వేల్పుల విజేత, సిబ్బంది నాగసరస్వతి, హిమబిందు, స్పందన, మల్లిక్, రమేష్, విజయకుమార్, వెంకటేశ్వర్లు, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి, ఏ.ఎన్.ఎమ్ బోధన సిబ్బంది లాలయ్య, సుకన్య, మంజుల, టైలరింగ్ సిబ్బంది ఆరుణ, కంప్యూటర్ ఇన్స్రక్టర్ షానాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ అభ్యర్థుల తుది రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు



**21 పరీక్షా కేంద్రాలలో**
**12,156 మంది అభ్యర్థులు**
**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**
**– పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్**

**ఖమ్మం, ఏప్రిల్ 27(మనం న్యూస్) :** అధికారులందరి సమన్వయ సహకారంతో కానిస్టేబుల్ అభ్యర్థుల తుది రాత పరీక్షలను విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ప్రకటనలో పేర్కొన్నారు. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకొని ప్రిలిమ్స్ రాత పరీక్షలలో, దేహధారుడ్య పరీక్షలలో అర్హత సాధించిన కానిస్టేబుల్ అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి, జెఎన్‌టియుహెచ్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన నిర్వహించనున్న తుది రాత పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఖమ్మం నగర పరిసరాలలోని 21 పరీక్ష కేంద్రాలలో నిర్వహించనున్న పరీక్షలకు 12,156 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. ఏప్రియల్ 30 వ తేదీన ఉదయం 10 గంటల నుండి 1:00 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరిక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఏలాంటి మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, అడ్వటైజ్మెంట్, ట్రాఫిక్ ఆంతరాయం కాకుండా, సమీపంలోని జిరాక్స్ సెంటర్ బంద్ చేసేలా పటిష్టమైన చర్యలు తీసుకొవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలను ముందుగానే సందర్శించి స్థానిక పరిస్థితులు అంచనా వేసి అవసరమైన బందోబస్తు, భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. పరిక్ష జరిగే సమయంలో సంబంధిత పరిక్ష నిర్వహణ, పర్యవేక్షణ అధికారులు మినహా పరిక్ష కేంద్రంలోనికి ఎవరికి అనుమతి లేదనే విషయాన్ని పోలీస్ సిబ్బంది గ్రహించాలన్నారు. పోలీస్ సిబ్బంది విధివిధానాలపై పోలీస్ అధికారులు మార్గదర్శకాలు ఇవ్వాలని సూచించారు. పరీక్ష సమయానికి గంటముందే టెక్నికల్ బృందం అభ్యర్థుల బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్స్, ఫోటో ఐడెంటిఫికేషన్ లో పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుండి పరీక్ష పూర్తయ్యే వరకు, తదుపరి ప్రక్రియలు ముగిసే వరకు భద్రతా ఏర్పాట్లను అందించాలని సూచించారు. ఉదయం 10.00 గంటల 2లో..

# బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ శాఖ?

## – విచ్చలవిడిగా కల్తీ మద్యం – తెలంగాణ మద్యం ఆంధ్రాలోకి – సిండికేట్ నిర్వహకులకు సహకారం



**చర్ల, ఏప్రిల్ 27 (మనం న్యూస్) :** చర్ల మండల వ్యాప్తంగా బెల్ట్ షాపుల నిర్వహణ మరల ఊపొందుకున్నాయి. వందల సంఖ్యలో బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు విచ్చలవిధిగా జరుగుతున్నవి. కొందరు బెల్ట్ షాప్ అమ్మకుండా బ్రాండెడ్ మద్యాన్ని చీప్ లిక్కర్ తో కల్తీ చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. కల్తీ మద్యం వలన ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఎంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. బెల్ట్ షాపులు వలన మద్యం సిండికేట్ నిర్వాహకులకు కోట్లల్లోనే నష్టం చేకూరిందని, అందుకనే ఎక్సైజ్ శాఖ చూసి చూడనట్లు వ్యవహరిస్తూన్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. సిండికేట్ నిర్వాహకుడు తన మనుషుల ద్వారా పట్టణంలో సుమారు 20 బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు ఆ షాపులకు మద్యం విపరీతంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. బ్రాందీ షాపులలో అమ్మల్సిన ప్రతి బ్రాండెడ్ కంపెనీ మద్యాన్ని దొరక్కుండా కొన్నిటిని బ్రాందీ షాపులలో ఉంచి కొన్నిటిని బెల్ట్ షాపు ద్వారా అధిక ధరలకు విక్రయిస్తూ రోజుకు లక్షల్లో లాభాలు గడిస్తున్నారు. పండగ సందర్భంగా ఆంధ్రాలో కోడిపందాల బిరులు వద్ద తెలంగాణ మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగాయి. తెలంగాణ మద్యం ఆంధ్రాలో విక్రయిస్తున్న సంఘటనను అక్కడి పత్రిక మిత్రులు సైతం న్యూస్ ప్రచురించటం విశేషం. తెలంగాణ నుంచి ఆంధ్రకు మద్యం తరలిస్తున్న ఎక్సైజ్ శాఖ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుంది. ఇటీవల బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలని కొన్ని సంఘాలు సైతం ఎక్సైజ్ శాఖ అధికారులకు మెమోరాండం ఇవ్వటం విధితమే.

**ఎక్సైజ్ సీఐ వివరణ :** ఇదే విషయమై ఎక్సైజ్ సీఐ వివరణ కోరెందుకు కార్యాలయానికి వెళ్ళగా అందుబాటులో లేరు. ఫోన్లో సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

# వేసవి శిక్షణ క్యాంపులలో ఎక్కువ మంది విద్యార్థులు శిక్షణకు వచ్చే విధంగా చూడాలి

## – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, ఏప్రిల్ 27 (మనం బ్యూరో) :** వేసవి ప్రత్యేక, రెగ్యులర్ క్రీడా శిక్షణ తరగతుల్లో ఎక్కువ మంది విద్యార్థినీ, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా విద్యాశాఖ, క్రీడాభివృదిశాఖల అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో వేసవి ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణపై జిల్లా విద్యాశాఖాధికారి, క్రీడాభివృద్ధి అధికారి, సమ్మర్ క్యాంపు ఇంచార్జ్ బాధ్యులు, శిక్షకులు, మండల విద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి శిక్షణ క్యాంపులలో ఎక్కువ మంది విద్యార్థులు ముఖ్యంగా 8 నుండి 12 సంవత్సరాల వారు శిక్షణకు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ప్రతి సమ్మర్ కొచింగ్ క్యాంపులో యాభై శాతం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనే విధంగా చూడాలన్నారు. శిక్షణ కాలంలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించడం, వారి వివరాలు నమోదు చేయాలన్నారు. జిల్లాలోని జాతీయ స్థాయి సౌకర్యాలు కలిగిన ఖమ్మం నగరం సర్దార్పటేల్ స్టేడియం, వైరా ఇండోర్స్టేడియం, కల్లూరు స్టేడియంలలో ఎక్కువ మంది క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాల్సిందిగా తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను గుర్తించి వారికి జిల్లా స్థాయిలో శిక్షణ ఇప్పించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రాథమిక పాఠశాలల నాల్గవ తరగతి విద్యార్థులు స్పోరట్స్ అడ్మిషన్లో పాల్గొనేటట్లు చూడాలన్నారు. వేసవి క్రీడా శిక్షణ క్యాంపులను నిర్వహించేందుకు పటిష్టంగా చర్యలు చేపట్టాలన్నారు. సమ్మర్ క్యాంపుల నిర్వహణలో భాగస్వాములై ఎక్కువ మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్లను, ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు ఇన్సెంటీవ్ ఇవ్వటం జరుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో 10, పట్టణ ప్రాంతాల్లో 25 క్యాంపులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 35 క్యాంపులను సమర్ధవంతంగా నిర్వహించి ఎక్కువ మంది క్రీడాకారులకు శిక్షణనిచ్చి విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పరందామరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, మండల విద్యాశాఖ అధికారులు, కోచ్లు, క్యాంపుల ఇంచార్జు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.




# కానిస్టేబుల్ అభ్యర్థుల తుది రాత పరీక్షా...

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించకూడదన్నారు. అభ్యర్థులు చేతులకు గోరింటాకు మెహెంది వంటివి పెట్టుకోవడం వలన బయోమెట్రిక్లో వేలి ముద్ర సరిగా వచ్చే అవకాశం ఉండదని, తద్వారా అభ్యర్థులు నష్టపోయే అవకాశం వుందని తెలిపారు. అంతేకాకుండా పరీక్షకు సంబంధించిన నిబంధనలు ఖచ్చితం అమలు చేయబడుతుందని పరీక్ష పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే ఎవరినీ నమ్మరాదని, అలాంటి వ్యక్తులు ఏవరైనా తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం.. పరీక్షా కేంద్రాలు దూరంగా ఉన్నట్లయితే రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్ల నుండి పరీక్షా కేంద్రాలకు మరియు తిరిగి వెళ్లడానికి తగిన సంఖ్యలో బస్సులు నడపేందుకు సంబంధిత ఆర్టిసి అధికారులను సంప్రదించాలని అన్నారు. ఎగ్జామినేషన్ డ్యూటీ సిబ్బంది మరియు పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థులు మినహా బయటి వ్యక్తులెవరూ ప్రాంగణంలోనికి అనువతించబడకుండా చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మహిళా అభ్యర్థులను తనిఖీ చేసేందుకు తగిన సంఖ్యలో మహిళా కానిస్టేబుళ్లు / హోంగార్డులను నియమించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల లోపల వున్న జిరాక్స్ సెంటర్లు, నెట్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు/ కార్యకలాపాలు/ పైరవికార్లు/బ్రోకర్ల కోసం లాడ్జీలు, ఇతర ముఖ్యమైన స్థలాలను తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను ఎస్బి ఫీల్డ్ స్టాఫ్ను నియమించి సమాచారం సేకరించాలని అన్నారు. అభ్యర్థులు, డ్యూటీ అధికారులు ఎవరూ పరీక్షా కేంద్రంలో సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ మొదలైన వాటిని తీసుకెళ్లరాదని అన్నారు. బందోబస్తు సిబ్బంది తమ మొబైల్ ఫోన్లతో ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, స్మార్ట్ వాచ్లను పరీక్ష బి/బి డ్యూటీ కోసం తీసుకెళ్లకూడదని ఆదేశించారు.

### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపికలో భాగంగా నిర్వహిస్తున్న తుది వ్రాత పరిక్షల సందర్భంగా అయా పరిక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మొత్తం 21 పరీక్షా కేంద్రాల వద్ద ఈ ఆంక్షలు అమలుల్లో వున్నందున ఏప్రియల్ 30 న ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు పరిక్ష కేంద్రాల సమీపంలో 500 అడుగుల లోపు ఎలాంటి సభలు, ర్యాలీలకు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. నిషేధం వున్న నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.

# సిఎంఆర్ రైస్‌ను దిగుమతి చేసుకోవాలి

**ఖమ్మం, ఏప్రిల్ 27(మనం న్యూస్) :** రైస్ మిల్లుల నుండి వచ్చిన్న సిఎంఆర్ రైస్ ను లారీల నుండి వేను వెంటనే దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఎన్ .మధుసూదన్ ఏఫ్ .సి .ఐ డి .ఎం ను ఆదేశించారు. గురువారం ఐ డి ఓ సి అదనపు కలెక్టర్ ఛాంబర్లో ఏఫ్ .సి .ఐ , పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార,రవాణా శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు, తరలింపు పై అదనపు కలెక్టర్ మీక్షించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు 8,198 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ సోములు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్య చందాన , సహకార శాఖ అధికారి విజయ కుమారి, జిల్లా రవాణా శాఖ అధికారి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌డిఎల్‌ఐఎస్ ప్రాజెక్టు పైపులను దొంగలించిన వ్యక్తులు అరెస్టు

## – ఒక్కరోజులోనే నిందితుల పట్టివేత – సిఐ ఎస్ఐ సిబ్బందిని అభినందించిన డిఎస్పి

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 27 (మనంన్యూస్):** ఆర్ డి ఎల్ ఐ ఎస్ ప్రాజెక్టు పైపులను దొంగలించిన వ్యక్తులు అరెస్టు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి రహమాన్ మీడియాకు వెల్లడించారు. గురువారం అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బుధవారం రోజు రాజీవ్ దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కి సంబంధించిన అండర్ గ్రౌండ్ వాటర్ టన్నెల్స్ ను గుంపెన గ్రామము లోని ఓపెన్ యార్డ్ లో 09 ఐరన్ పైప్ లు ఉంచగా గుర్తు తెలియని దొంగలు అందులో 4 పైపులను, మరియొక పైపులోని సగ భాగం ను కత్తిరించుకుని దొంగిలించి తీసుకెళ్లినారని తెలిపారు. ఇరిగేషన్ ఏ ఈ మీనా ఫిర్యాదు మేరకు అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ ఎస్ డి షాహీన కేసు నమోదు చేసారు. గురువారం ఉదయం పోలీసు వారు డ్యూటీలో భాగంగా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పోలీసువారిని చూసి అశోక్ లైలాండ్ వాహనంలో పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా వారిని అదుపులోని తీసుకొని విచారించగా,కెటిపిఎస్ కాజువల్ లేబర్ గా పనిచేస్తున్న బానోత్ బాబురావు (37) వెల్ఫేర్ గా పనిచేస్తున్న అజ్మీరా రవి ( 37) తాపీ మేస్త్రిగా పనిచేస్తున్న సడియం మనోజ్ కుమార్ (28) తాపీ మేస్త్రి,గా పనిచేస్తున్న కొక్కు కోటేశ్వర రావు ( 38) తాపీమేస్త్రిగా పనిచేస్తున్న బానోత్ నవీన్( 28) , కూలీగా పనిచేస్తున్న గుగులోతు(50 ) వీళ్ళందరూ కరకవాగు ,పాల్వంచ మండలం కొత్తగూడెం జిల్లా చెందిన వారని వీళ్ళు పైపులను గ్యాస్ సిలిండర్ మరియు ఆక్సిజన్ ఉపయోగించి ముక్కలుగా కట్ చేసి ఒక్కొక్క భాగాన్ని చిన్నచిన్న ఇనుప ప్లేట్స్ గా చేసి చేసి పాల్వంచ పట్టణం దమ్మపేట సెంటర్లో గల పాత ఇనుప కొట్టు యజమాని సత్యం (48) కి అమ్ముతువుంటారని తెలియజేసినారు. కాగా వీళ్ళు దొంగతనం చేసిన పైపుల (4 1/2) వీటి విలువ రూ 8,61, 642 కాగా సత్యం వద్ద నుంచి 6 లక్షల రూపాయలను రికవరీ చేసారని. వీరివద్ద నుండి ఖీఖీ04 ఖఆ 6413 నెంబర్ గల అశోక్ లేలాండ్ వాహనం, పైపులను కట్ చెయ్యటని కి ఉపయెగించే ఒక గ్యాస్ సిలిండర్, రెండు ఆక్సిజన్ సిలిండర్ లు, గడ్డ పలుగు, గొడ్డలి మరియు ఒక బాగ్ ఆ బాగ్ లో గ్యాస్ కట్టర్, ఓసు ( ఎరుపు, ఆకు పచ్చ వైర్ ), గ్యాస్ లైటర్లను స్వాధీనం చేసుకున్నట్లు కొత్తగూడెం డిఎస్పి, షేక్ అబ్దుల్ రెహ్మాన్ తెలియజేసారు. ఈ కేసును త్వరగా చేదించిన, జూలూరుపాడు (కొత్తగూడెం రూరల్ సర్కిల్) సిఐ జెవసంత కుమార్, ఎస్ఐ ఎస్ డి షాహినను ఏఎస్ఐ పుల్లారావు, క్రైమ్ సిబ్బంది కానిస్టేబుల్ ఆంగోతు. రామారావు, లకావత్తు సర్వేశ్వరరావు ని, హోంగార్డు బాలాజీని డ్రైవర్ కృష్ణ ను, కొత్తగూడెం డిఎస్పి, షేక్ అబ్దుల్ రెహ్మాన్ అభినందించారు



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## – మండల పరిషత్ సమావేశాన్ని అడ్డుకున్న సిపిఎం నేతలు



**ఏన్కూరు, ఏప్రిల్ 27 (మనం న్యూస్):** మండలంలో పండించిన వరి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేయాలని, రైతుల రుణమాఫీ వెంటనే ప్రకటించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశాన్ని అడ్డుకున్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి మండల కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.. తుఫాన్ తో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన ప్రభుత్వం సకాలంలో స్పందించకుండా కాలయాపన చేయటం సరైనది కాదని వెంటనే కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు అమలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తాసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, బానోతు బాలాజీ, గార్లఒడ్డు సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు, మండల కోఆప్షన్ సభ్యులు నవాబ్ బేగ్, ఏర్పుల రాములు, షేక్ జానీ, సాయి కుమార్, నండూరి శ్రీనివాసరావు, ఇటికాల లెనిన్, తమ్మినేని వెంకటయ్య, బండ్ల చిన్న జోగయ్య, నరసింహారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

## – సర్పంచులు గైర్హాజరు




**ఏన్కూరు, ఏప్రిల్ 27 (మనం న్యూస్):** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం సాదాసీదాగా జరిగింది. రెండు నెలలకోసారి జరిగే సమావేశానికి సర్పంచులు, పలువురు అధికారులు గైర్హాజరవడంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆరెం వరలక్ష్మి అధ్యక్షతన గురువారం పలు సమస్యలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆరెం వరలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి అధికారి బాధ్యతతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం విద్య, వైద్యం, వ్యవసాయం, పంచాయతీరాజ్, నీటిపారుదల, స్త్రీ, శిశు సంక్షేమ అధికారులు తమ శాఖల వారీగా గతంలో జరిగిన అభివృద్ధి పనులు, వాటి పురోగతి, రానున్న రోజుల్లో చేపట్టవలసిన పనులు, వాటి ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అధికారులు తెలియజేశారు. ఈ సమావేశంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, ఎంపీటీసీలు భూక్య లచ్చిరాం, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, ప్రమీల, తహసిల్దార్ ఖాసిం, ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వివోఏల నిరువధిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే తాటి సంఘీభావం



**ములకలపల్లి, ఏప్రిల్ 27 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో కష్టపడుతున్న కార్మికులు కర్షకులు పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అన్నారు. ములకలపల్లి మండల కేంద్రంలో సమ్మె చేపట్టిన విఓఏలకు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు విఓఏలు కృషి చేస్తున్నారని,వారిని తెలంగాణ ప్రభుత్వం వెట్టిచాకిరి చేపిస్తుందని అన్నారు, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరితో ఉందని అన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సోయం చిన్నారి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జహీర్, కోండ్రు భాస్కర్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి , సిపిఎం నాయకులు నిమ్మల మధు , చంద్రం పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్‌కు నెల నెలా జీతం




**సుజాతనగర్, ఏప్రిల్ 27 (మనం న్యూస్) :** మండలంలోని సుజాతనగర్ గ్రామ పంచాయతీ లో ఖాళీ గా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ కు గత 4 ఏళ్లుగా నెలకు 17 వేల చొప్పున జీతం చెల్లిస్తున్నారు. గ్రామ పంచాయతీ లో కంప్యూటర్ ఆపరేటర్ నిర్వహణ సెక్రెటరీ చేస్తుండగా పంచాయతీ ఆఫీసు లో లేని వ్యక్తి కి పంచాయతీ అకౌంట్ నుండి నెలకు 17 వేలు జీతం చెల్లిస్తూ ఉన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ ఆఫీస్ లో ఇంత జరుగుతున్నా మండల అధికారులకు తెలీదా ? తెలిసే ఇదంతా జరుగుతుందా అని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. కనీసం పాలక వర్గం అయిన దీనిపై ప్రశ్నించకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. పంచాయతీ ఆఫీసు లో చిన్న చిన్న పనులకు కూడా రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి ఉంది. దీనిపై సెక్రెటరీని ప్రశ్నిస్తే కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడంతో అన్ని పనులు తాను ఒక్కడే చేస్తున్నానని చెప్పడం కొసమెరుపు. కంప్యూటర్ ఆపరేటర్ పని కూడా సెక్రెటరీ నే చేస్తే మరి నెల నెలా 17 వేల జీతం ఎవరికి చెల్లిస్తున్నారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకొని, గ్రామ పంచాయతీ ఆఫీస్ లో కంప్యూటర్ ఆపరేటర్ ను నియమిస్తే గ్రామస్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు.

# మధిరకు ''స్వచ్ఛ విద్యాలయ'' పురస్కారం అవార్డ్



**మధిర, ఏప్రిల్ 27 (మనం న్యూస్):** విద్యాలయాల్లో ఆహ్లాదకర కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి మధిర టివిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎంపికయ్యింది. ఈ సందర్భంగా గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి చేతులమీదుగా స్వచ్ఛ పాఠశాల పురస్కార్ ను పాఠశాలప్రధానోపాధ్యాయులు యం.నారాయణ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భట్టి పాదయాత్రలో పాల్గొన్న మధిర కాంగ్రెస్ నాయకులు



**మధిర, ఏప్రిల్ 27 (మనం న్యూస్):** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో మధిర శాసన సభ్యులు సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాద యాత్ర స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం చేరుకోగా వారికి సంఘీభావం గా మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ పాదయాత్ర లో పాల్గొన్నారు. వారితో పాటు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంపా వేంకటేశ్వర రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు సైదెల్లి పురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య,ఎస్సీ సెల్ అధయక్షుడు దార బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో కంటి వెలుగు శిబిరం



**మధిర, ఏప్రిల్ 27 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలోనీ 12వ వార్డు నందు'కంటి వెలుగు' కార్యక్రమమును 12వ వార్డ్ కౌన్సిలర్ మొండితోక నాగరాణి మరియు మున్సిపల్ కమీషనర్ రమాదేవి చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పృధ్వీ , డాక్టర్ ప్రశాంత్, ఏ యన్ యం లు, ఆశ వర్కర్ లు, మెప్మా ఆర్పీ లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నలు కొనుగోలు ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

## – తెలంగాణ రైతు సంఘం

**ఖమ్మం, ఏప్రిల్ 27 (మనం న్యూస్) :** రైతుల ఆందోళనలతో రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్లో పండిన మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన నిర్ణయం హర్షణీయం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఖమ్మం జిల్లాలో, ఇతర జిల్లాల్లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పలు దఫాలుగా రైతులు ధర్నా, రాస్తారోకోలు చేయడంతో ప్రభుత్వం మొక్కజొన్న పంట కొనుగోలు ప్రకటించిందని, ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని కోరారు. మరింత ముందస్తుగా కొనుగోలు నిర్ణయం చేసి ఉంటే రైతులకు ఉపయోగం జరిగి ఉండేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.

# కలెక్టరేట్ నిరసనలో మండల కార్యదర్శులు




**కారేపల్లి రూరల్, ఏప్రిల్ 27 (మనం న్యూస్) :** తమ ఉద్యోగాలు రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్‌రేట్ ఎదుట తలపెట్టిన నిరసన కార్యక్రమంలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల అధ్యక్షుడు తిలక్‌కిశోర్ ఆధ్వర్యంలొ పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తిలక్ కిశోర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల రెగ్యూలరైజ్ జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే సామూహిక సమ్మెకు సిద్దంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలొ ఉపాధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

## అర్థరహితంగా పువ్వాడ వ్యాఖ్యలు

### – ఆదరణ ఓర్వలేకనే రేణుకా చౌదరిపై విమర్శలు



**కారేపల్లి, ఏప్రిల్ 27 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వ్యాఖ్యలు అర్థరహితంగా ఉన్నాయని, నిరుద్యోగ నిరసన ర్యాలీలో రేణుకా చౌదరికి, కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఆదరణ ఓర్వలేకనే ఇష్టవచ్చినట్లు మాట్లాడుతున్నారని టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అన్నారు. గురువారం కారేపల్లిలో ఆమె మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ఆదరణ ఎప్పటికి తగ్గదని ఈ విషయం ఇప్పటికే రెండు అసెంబ్లీ ఎన్నికలలో రుజువైందన్నారు. రేణుకా చౌదరిపై విమర్శలు చేసే స్థాయి పువ్వాడకు లేదన్నారు. ఒకప్పుడు రేణుకా చౌదరి అండతో కాంగ్రెస్ టికెట్ పొంది గెలిచి మోసం చేసి పార్టీ మారింది నిజం కాదా అని ప్రశ్నించారు. అధికారాన్ని అన్ని రకాల మాఫియాలకు ఉపయోగించుకుంటూ ప్రశ్నించిన వారిపై కేసులు మోపుతున్న పువ్వాడ అజయ్‌కు ప్రజలే రాబోయే ఎన్నికలలో బుద్ధిచెపుతారన్నారు. రానున్న ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి భూక్యా పార్వతి, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రునాయక్, ఈసాల ఛాయాదేవి, గోపాల్, గుండ్ల జగన్నాధం, పులసం భద్రం, వెంకటేశ్వర్లు, రవి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం విజయవంతం



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 27 (మనం న్యూస్):** ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాశాల బనిగండ్లపాడు వైద్యాధికారి డా. జి. వెంకట్ లాల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సఖినవీడు గ్రామంలో ఆయుర్వేద వైద్య శిబిరాన్ని మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, సర్పంచ్ వై భాస్కర్ రెడ్డి ప్రారంబించారు . ఎర్రుపాలెం వైస్ ఎంపీపీ రామకోటయ్య ఆయుష్ కరదీపకలను పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ వైద్య శిబిరానికి సంబంధించి స్థానిక ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది ఈ శిబిరం నందు వివిధ రకాల దీర్ఘకాళిక వ్యాధులు మొకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు, అస్తమా, చర్మరోగాలు, పైల్స్, షుగర్, బి. పి, స్త్రీ సంబందిత మరియు శిశు వ్యాధులకు సంబందించి ఉచితంగా పరీక్షించి మందులు అందజేశారు. ఈ శిబిరంనకు ఆయుర్వేద పారామెడికల్ సిబ్బంది కందుల. రాంబాబు, కాంపాటి. శ్రీను, పాముల. సాయిబాబు. మరియు స్థానిక వైద్య సిబ్బంది , ఏయంఎం లు హెల్త్ అసిస్టెంట్స్. కె. సుధాకర్. జి. వెంకటేశ్వరరెడ్డి. ఆశాలు పుల్లమ్మ, కుమారి, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎర్ర మోషేకు డా.కోట రాంబాబు నివాళి

**మధిర, ఏప్రిల్ 27 (మనం న్యూస్):** మధిర, బోనకల్ మండలాల్లో పలు కార్యక్రమాలలో ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు పాల్గొన్నారు. బోనకల్ మండలం రావినూతల గ్రామంలో పోలీస్ ఉద్యోగి అజ్మీరా రాము కుమారుడు అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం మధిర మండలం సిరిపురం గ్రామంలో కనకపూడి ఎర్ర మోషే ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి , చీదిరాల వెంకటేశ్వరరావు , నంద్రు విజయారావు , కూరపాటి సునీల్ , కనకపూడి శ్రీను , ప్రసాద్ , రాము, తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఫారెస్ట్ క్వార్టర్స్ ప్రారంభం



**ఆళ్లపల్లి ఏప్రిల్ 27 (మనం న్యూస్):** రేగళ్ల రేంజ్ పరిధిలోని ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ స్టాఫ్ క్వార్టర్స్ ను గురువారం పి సి సి ఎఫ్(కంపా) లోకేష్ జైస్వాల్, ప్రారంభించారు, అనంతరం నర్సరీనీ పరిశీలించరు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అడవులను రక్షించడమే ప్రథమ లక్ష్యంగా పనిచేయాలని వేసవికాలం వన్యప్రాణులకు నీటి కొడత లేకుండా వాటి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో , సిసిఎఫ్ భీమా నాయక్, డిఎఫ్ఓ లక్ష్మణ్ రంజిత్ నాయక్, ఎఫ్ డి ఓ దామోదర్ రెడ్డి ఎఫ్ ఆర్ వో జస్వంత్ ప్రసాద్, ఎఫ్ ఎస్ ఓ నీలమయ్య, బీట్ ఆఫీసర్ భాస్కర్, ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాటలతో కాదు...పోరాటాలతోనే సమానత్వం

**–నిత్యావసర ధరలకు..పంటల ధరలకు పొంతన లేదు**

**– తాగడం తెలంగాణ సంస్కృతిగా చేస్తున్న బిఆర్ఎస్**

**– పివోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ**




**కారేపల్లి, ఏప్రిల్ 27 (మనం న్యూస్) :** సమాజంలో మహిళా సాధికారత, స్త్రీ, పురుష సమానత్వ మాటలతొ రాదని, పోరాటాలతోనే సాధ్యమౌతుందని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాదె ఝాన్సీ అన్నారు. గురువారం కారేపల్లిలోని వైస్ఎన్ గార్డెన్‌లొ నిర్వహించిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు సంబంధించిన ప్రగతిశీల మహిళా సంఘం రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సిద్దించి 75 సంవత్సరాలు గడుస్తున్నా మహిళాల మీద ఆంక్షలు నేటికి కొనసాగుతూనే ఉన్నాయన్నారు. కాలానికి అనుగుణంగా ఆంక్షలు మారుతాయి కానీ పూర్తిగా స్వేచ్చమాత్రం లభించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ పాలనతొ మహిళలు ఉద్యోగ, ఉపాధి రంగాలలో వెనుకబడి ఉన్నారన్నారు. గ్రామాలలొపాఠశాలలు ఎత్తేస్తున్నారని, మహిళలపై జరిగిన దాడులు తెలియకుండా ఉండేందకు పాఠ్యాంశాలలో చరిత్రను చరిపేస్తున్నారన్నారు. పాఠ్యాంశాలలో మహిళల హక్కుల గురించి తొలగించి పాలకులు చెప్పిందే వేదంలా చరిత్రను కనుమరుగు చేస్తున్నారన్నారు. వాకపల్లి ఘటనలో అమాయక గిరిజన మహిళలకు జరిగిన అన్యాయాన్ని న్యాయవ్యస్థ సమర్థించినా పాలకుల అధికారంతొ దోషులు తప్పించుకున్నారన్నారు. మద్యం తాగడం అనేది తెలంగాణ సంస్కృతిగా బిఆర్ఎస్ ప్రభుత్వం చిత్రీకరించిందని, బిఆర్ఎస్ పాలనతొ మూడోంతులు మద్యం దుఖాణాలు పెరిగాయన్నారు. బంగారు తెలంగాణ అన్న కేసిఆర్ కుటుంభం మాత్రం బంగారు తెలంగాణ అయిందన్నారు. దేశంలొ బిజెపి విధానాల వల్ల నిత్యావసర ధరలు పెరిగాయని, పండించిన పంటలకు ఇచ్చే ధరలకు, నిత్యావసరాల ధరలకు పొంతన లేకుండా పోయిందన్నారు. ధరలు పెంచుకుంటూ పోతే సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు పౌష్టికాహారం ఎలా అందుతుందని, దేశంలొ రక్త హీనత వల్ల మహిళా మరణాలు ప్రభుత్వ హత్యలే అన్నారు. బిజెపి బిల్కిస్ బానో ఘటనలో బిజెపి చొరవతో ఆత్యాచార ఘటన దోషులను విడిచిపెట్టారని, ఇలా జరుగుతుంటే స్త్రీలపై అత్యాచారాలు ఎలా ఆగుతాయన్నారు. ప్రభుత్వం స్త్రీ, పురుషుల సమానత్వంతోనే అభివృద్ధి అని గ్రహించిననాడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలొ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, పిడబ్ల్యూవో రాష్ర్ట కార్యదర్శి అందె మంగా, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు పి మణి, పిడబ్ల్యూవో జిల్లా అధ్యక్షురాలు పి లక్ష్మి, కార్యదర్శి వై జానకి, రాష్ట్ర నాయుకురాలు అనసూర్య, ఎంఎల్‌నూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి పి రాజేంద్రప్రసాద్, మండల కార్యదర్శి వై ప్రకాశ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దనరసరి రాంమ్మూర్తి, పి నాగన్న, అరుణోదయ నాగన్న, సుదర్శన్ పాల్గొన్నారు.

## నష్టపరిహారం రూ. 10 వేలు నేటికీ ఇవ్వలేదు

### – బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి



**కొత్తగూడెం/జూలూరుపాడు, ఏప్రిల్ 27 (మనం ప్రతినిధి) :** గత నెలలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు ,పంట నష్టపరిహారం కేసీఆర్ ఎకరానికి 10 వేల రూపాయలు ప్రకటించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రోజు వరకు కూడా రైతులకు ఇవ్వలేదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ తొమ్మిది సంవత్సరాలలో రైతులకు ఇంతవరకు ఒక్కసారి కూడా పంట నష్ట పరిహారం ఇవ్వలేదనీ, కెసిఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడని, కేంద్ర ప్రభుత్వం ఏమి ఇవ్వట్లేదని ఈ పదివేల రూపాయల్లో 7500 రూపాయలు కేంద్ర ప్రభుత్వానివేనని, రాష్ట్ర ప్రభుత్వాన్ని 2500 రూపాయలు మాత్రమే అని, కానీ ఆ డబ్బులు కూడా ఎందుకు ఇవ్వట్లేదని కొండపల్లి ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. కానీ మాత్రం ఒడ్లు కొనుగోలు చెయ్యట్లేదు ,కేంద్ర ప్రభుత్వం వడ్లకు కింటాకు 2080 రూపాయలు మొక్కజొన్నలకు 1960 రూపాయలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయమని రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పినా కూడా కొనుగోలు చేయట్లేదని ,మిల్లర్ తో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కై ఒడ్లు, మొక్కజొన్నలు కొనుగోలు చెయ్యకపోవటంతో రైతులు తక్కువ రేటుకు అమ్ముకుంటున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణలో వర్షాలు పడుతుంటే పంటలు దెబ్బతిన్నాయి, ఒడ్లు, మొక్కజొన్న, పండ్ల తోటలు పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి ,తెలంగాణ రైతులను వదిలేసి మహారాష్ట్ర లో బిఆర్ఎస్ నాయకులు చిందులు డాన్సులు వేస్తున్నారని, కెసిఆర్ జాతీయ పార్టీ పెట్టినాడు కర్ణాటక ప్రజలందరూ కూడా మమ్మల్ని తెలంగాణలో కలపాలి కోరుకుంటున్నారని కెసిఆర్ ప్రగల్భాలు పలికాడని, ఇప్పుడు కర్ణాటకలో ఎన్నికలు జరుగుతుంటే మహారాష్ట్రలో తిరుగుతున్నాడని, మరి కర్ణాటకలో ఎందుకు పోటీ చేయలేదు ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రైతులకు పూర్తి నష్టపరహారం వచ్చేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం అందజేయాలని, మరియు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు, మొక్కజొన్నలు చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని చెప్పి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోనేరు నాగేశ్వరరావు, బిజెపి జిల్లా కోశాధికారి నున్న రమేష్ ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్,ఖమ్మం జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ఉపేందర్ ,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నూకల రామ్మోహన్ రెడ్డి ,సంతోష్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్ ,గోపాల్ రావు వందనపు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 27 (మనం ప్రతినిధి) :** భారతీయ జనతా పార్టీ భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో గురువారం బిజెపి జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ ఆదేశానుసారం బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో 80 కుటుంబాలు టిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరినట్లు ఆకుల తెలిపారు. భారతీయ జనతా పార్టీ లోకి వల్లపు సాయిరాం తో పాటు 80 కుటుంబాలు బిజెపి పార్టీలో చేరినట్లు ఆకుల తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గంధం నాగేంద్రప్రసాద్, గౌడ్ రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీదేవిపల్లి, సుంచుపల్లి మండల అధ్యక్షులు పైడిపాటి రవీందర్, రాయుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నష్టపోయిన రైతులకు ఎకరాకు రాష్ట్రం రూ. 10 వేలు, కేంద్రం రూ. 15 వేలు పరిహారం ఇవ్వాలి

**– తడిసిన పంటలను మద్ధతు ధరలకే కొనుగోలు చేయాలి**

**– సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, ఏప్రిల్ 27 (మనం న్యూస్) :** మార్చి, ఏప్రిల్ మాసాలలో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రాష్ట్రం ప్రకటించిన 10 వేలతో పాటు, కేంద్రం 15 వేల రూపాయలు యివ్వాలని, తడిసిన పంటలను మద్ధతు ధరలకే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రెండు నెలల్లో కురిసిన వడగండ్ల వానలు, గాలులకు జిల్లాలో వేలాది ఎకరాలలో వరి, మొక్కజొన్న, మిర్చితో పాటు మామిడి, బొప్పాయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంట కళ్ళాల్లో, మార్కెట్ యార్డులలో అమ్మకానికి సిద్ధం చేసిన పంటలు తడిసిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారని, ఆ పంటలను మద్ధతు ధరలకే ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యంగా భావించి కేంద్రం రాష్ట్రానికి, రైతాంగానికి సహాయం అందించాలని కోరారు. బిజెపి నాయకులు మొసలి కన్నీరు కార్చటం ఆపి తమ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి ఎకరానికి కనీసం 15 వేలు యిచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నష్టపోయిన పంటలను పూర్తిగా నమోదు చేయటం లేదని, 4 ఎకరాలు పంట కోల్పోతే 1, 2 ఎకరాలు మాత్రమే నమోదు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు న్యాయం జరగకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళన చేపడతామని నున్నా హెచ్చరించారు.

# రెడీమ్ ఇండియా అధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్




**తల్లాడ, ఏప్రిల్ 27 (మనం న్యూస్):** తల్లాడ పట్టణంలోని యూనియన్ బ్యాంకు పక్కన రెడీమ్ ఇండియా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పాస్టర్ దారెల్లి తిమోతి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, వైరా మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, తెలంగాణ ఉద్యమకారుల సంఘం సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మోదుగు ఆశీర్వాదం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడీమ్ ఇండియా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఎండాకాలంని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. వీటి ఏర్పాటు కృషి చేసిన పాస్టర్ తిమోతీకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాస్టర్ తిమోతి మాట్లాడుతూ రెడీమ్ ఇండియా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ మనోహర్ జేమ్స్ గారు ఆర్థిక సహకారంతో తల్లాడ మండలంలో మొత్తం ఐదు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు, ప్రయాణికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల గోపిగౌడ్, మేడి బసవయ్య, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# వన్‌టౌన్ సిఐకు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సన్మానం




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 27 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం 1వ టౌన్ సిఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాయల వెంకటేశ్వర్లును భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, సింగరేణి రిటైర్డ్ జీఎం అందెల ఆనందరావులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో పనిచేస్తూ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలని, పోలీసు వ్యవస్థ ఎంతో పవిత్రమైనదని, ఒకప్పుడు పోలీసు వ్యవస్థ అంటే ప్రజలకు ఎంతో భయం ఉండేదని పెద్దవాడికి తప్ప పేదవాడికి న్యాయం జరగదని ప్రజలలో అపప్రధ ఉండేదని, కానీ ఈనాడు పోలీసు వ్యవస్థ ప్రజలకు చేరువై ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాల్లో పనిచేస్తున్నందున ప్రజలలో పోలీసులు అంటే గౌరవం పెరిగిందని, అధికారం డబ్బు పదవి పలుకుబడి ఉన్నవారికి కాకుండా, ఏమీ లేని అనామకులకు పేదవారికి న్యాయం జరిగినప్పుడే పోలీసు వృత్తికి నిజమైన సార్ధకత అని వారు తెలిపారు. సిఐ ఆర్ వెంకటేశ్వర్లు ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారులు మరియు రిటైర్డ్ సింగరేణి జీఎం అందెల ఆనందరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు అంతోటి పాల్ మరియు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, ఆర్థిక పోరాటాలకు మార్గదర్శకుడు గ్రాంసీ

**– ప్రముఖ విద్యావేత్త ఐ.వి.రమణారావు**



**ఖమ్మం, ఏప్రిల్ 27 (మనం న్యూస్) :** భారతదేశంలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక పోరాటాలకు సైద్ధాంతిక అవగాహన కల్పించటంలో ఆంటోనియో గ్రాంసీ మార్గదర్శకుడుగా నిలబడ్డాడని ప్రముఖ విద్యావేత్త ఐ.వి.రమణారావు అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు బండారు రమేష్ అధ్యక్షతన ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు ఆంటోనియో గ్రాంసీ వర్ధంతి సభ జరిగింది. ఆ సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో గత కొంతకాలంగా ఫాసిస్టు ధోరణులు బలంగా ముందుకు వస్తున్నాయని, యివి దేశానికి చాలా ప్రమాదకరమని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ సమూహాల వ్యక్తులను, సంస్థలను తీవ్రంగా అణచివేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించటం ఒక నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు మతోన్మాద అజెండాను, మరోవైపు కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశ ప్రజలంతా గ్రాంసీ ఆలోచనతో ప్రజా పోరాటాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై.విక్రం, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఆర్.ప్రకాష్, నాయకులు ఎస్.కె.అఫ్జల్, రఫి, జె.నాగేశ్వరరావు, మల్లెంపాటి వీరభద్రరావు, శివన్నారాయణ పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తికి కలెక్టర్ అనుదీప్ అభినందనలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 27 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టిన పాటిల్ వసంత్ ను కోర్టు సముదాయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల అభివృద్ధిలో అంగన్‌వాడి టీచర్ల పాత్ర మరువలేనిది..

**– తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల.**



**తల్లాడ, ఏప్రిల్ 27 (మనం న్యూస్):** సమాజంలో విద్యార్థులకు చిన్ననాటి నుండే పౌష్టిక ఆహారంతో పాటు విద్యా బుద్ధులు నేర్పించడంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర ఎంతో ఆమోగవైనదని తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల అన్నారు. గురువారం తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో ముద్దనూరు క్లస్టర్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లతో ఎర్లీ చైల్ కేర్ ఎడ్యుకేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసితో పాటు ఐసిడిఎస్ సిడిపిఓ కృష్ణకుమారి, గ్రామ సర్పంచ్ ఐలూరి లక్ష్మి, ఎంపీటీసీ అన్యం కళావతి హాజరయ్యారు. అనంతరం గ్రామంలో మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఉత్తమ అవార్డులు అందుకున్న సర్పంచ్ లక్ష్మిని సత్కరించారు. అంగన్వాడీ టీచర్లు వారిని ప్రజాప్రతినిధులు, అధికారులను శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ కుర్నవల్లి గ్రామాన్ని నిరంతరం అభివృద్ధి చేస్తూ ఉత్తమ అవార్డులు అందుకున్న సర్పంచ్ ఐలూరి లక్ష్మిని జడ్పిటిసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నిర్మల, వెంకటేశ్వరమ్మ, జ్యోతి, అచ్చమాంబ, విజయలక్ష్మి, క్లస్టర్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# తల్లాడ ఎస్ఐ, కానిస్టేబుల్ బాలాజీని అభినందించిన వైరా ఏసీపీ



**తల్లాడ, ఏప్రిల్ 27 (మనం న్యూస్):** తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి. సురేష్ ని, కానిస్టేబుల్ గా బానోతు బాలాజీని వైరా ఏసిపి రెహమాన్ గురు వారం అభినందించారు. ఇటీవల తల్లాడ మండలం లోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓవివాహిత మహిళా మిస్సింగ్ కేసు తల్లాడ పోలీస్ స్టేషన్లో నమోదయింది. ఈ కేసును ఎంతో చాకచాక్యంగా వ్యవహరించి చేదించినందుకు తల్లాడ ఎస్సై తో పాటు కానిస్టేబుల్ బాలాజీని ఏసీపి అభినందించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ బాలాజీకి ఏసీపీ క్యాష్ రివార్డు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా సీఐ సురేష్ పాల్గొనడం జరిగింది.



# జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పలువురి అధికారుల అభినందనలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 27 (మనం ప్రతినిధి) :** ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన పాటిల్ వసంత్ ను కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రహమాన్, భద్రాద్రి కొత్తగూడెం స్పెషల్ పోలీస్ ప్రొటెక్షన్ కమాండెంట్ జంగయ్య, భద్రాచలం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటా దేవదానం బృందం కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ అబ్బయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందచేసి అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి



దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, నాయకులు శ్రీరామ్ సుధీర్, మండల సగర సంగం ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, సంఘం నాయకులు రోశయ్య, బుచ్చయ్య, వెంకటరాములు, కిష్టయ్య, దేవయ్య, ఉప్పలయ్య, వెంకన్న, సతీష్ ,క్రాంతి, ప్రవీణ్, సులోచన తదితరులు ఉన్నారు.

**పెద్దవంగర, ఏప్రిల్ 27 (మనం న్యూస్)** : సగర (ఉప్పర) కులదైవమైన శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను సగర సంగం నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు, గురువారం రోజున మండల కేంద్రంలోనీ సగరులు వారి ఆరాధ్య దైవం అయినా భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల సగర సంగం అధ్యక్షులు దుంపల వేణు సాగర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మా సగర కులాన్ని అణచివేతకు గురి చేస్తూ ఉన్న సందర్భంలో భగీరథ మహర్షుడు ఆదర్శ మూర్తిగా నిలిచి సగర శ్రేయస్సు కొరకే కాకుండా ప్రజలందరి శ్రేయస్సు కోసం తపస్సు చేసి పవిత్ర గంగాజలాన్ని దివి నుండి భూమికి దించడానికి కఠోరమైన తపస్సు చేసిన ఆ ఆదర్శమూర్తికి సమస్త జీవకోటి రుణపడి ఉన్నదని అన్నారు, భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా జరప తలపెట్టినందుకు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు, ప్రతి ఒక్కరూ భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పాలకుర్తి

# మనం మహబూబాబాద్



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి

**పెద్దవంగర, ఏప్రిల్ 27 (మనం న్యూస్)** : గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు, గురువారం రోజున మండలంలోని అవుతాపురం, గంట్లకుంట, కాన్వాయ్ గూడెం గ్రామాలలో చేస్తున్న పనులను పరిశీలిస్తూ కూలీలను అడిగి తెలుసుకున్నారు, ప్రతి ఒక్కరూ పని కావాలని కోరిన వెంటనే పని కల్పించడం జరుగుతుందని, మీకు పనికి సంబంధిత ఫీల్ అసిస్టెంట్ కు లేదా పంచాయతీ కార్యదర్శికి ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు, ఈ కార్యక్రమంలో ఈసీ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ సుమన్, పంచాయతీ కార్యదర్శులు తాజుద్దీన్, జగదీష్, ఫీల్ అసిస్టెంట్లు యాగలక్ష్మి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గింజనూ కొంటాం : ఎంపీపీ ఈదురు రాజేశ్వరి



**పెద్దవంగర, ఏప్రిల్ 27 (మనం న్యూస్)** : రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు, గురువారం రోజున మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ రాజేశ్వరి మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడొద్దని అకాల వర్షాల వలన తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండానే మద్దతు దరకే కొనుగోలు చేస్తామని భరోసానిచ్చారు, అనంతరం రెడ్డికుంట తండాలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మిర్చి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ జాటోత్ జగ్గు నాయక్ తో కలిసి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఏపిడి డాక్టర్ వెంకట్, ఎమ్మార్వో రమేష్ బాబు, బొమ్మకల్లు ఉపసర్పంచ్ గిరగాని ఐలయ్య, మాజీ ఎంపిటిసి పసులేటి వెంకటరామయ్య, సిసి సుధాకర్, మండల బిఆర్ఎస్ రైతు అధ్యక్షులు కేతిరెడ్డి రవిచంద్ర రెడ్డి, రెడ్డబోయిన గంగాధర్,ఆంగోత్ సీతారాం, సమ్మయ్య, రేణుక, గంగారపు మధు, సిఏ మంజుల, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా సమావేశం

**ఖమ్మం, ఏప్రిల్ 27(మనం న్యూస్)** :: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు జిల్లాల కార్యవర్గ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్కె సాబీర్ పాషా , బి. అయోధ్య, మహ్మద్ మౌలానా, రావులపల్లి రాంప్రసాద్ హాజరు కానున్నారని ప్రసాద్ తెలిపారు. ప్రజా పోరు యాత్ర, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ తదితర విషయాలను సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

# ముమ్మరంగా ఎన్టీఆర్ 54 అడుగుల విగ్రహావిష్కరణ పనులు

## వచ్చే నెలలో జూనియర్ ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభం



**ఖమ్మం, ఏప్రిల్ 27(మనం న్యూస్)** : నగరంలోని లకారం ట్యాంక్ బండ్ విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 54 అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణకు సన్నాహాలు వేగంగా సాగుతున్నాయి. ఎన్.టీ. రామారావు శత జయంతి సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి మే 28న తెలుగు సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయాలన్న లక్ష్యంతో పనులు ముమ్మరంగా చేస్తున్నారు. శ్రీకృష్ణుని అవతారంలో ఎన్టీఆర్ పర్యాటకులను ఆకర్షించనున్నారు. ఈ నేపథ్యంలో విగ్రహ నిర్మాణ పనులను ఖమ్మం నగర కమ్మ సంఘం పెద్దలు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే విగ్రహం తయారు పూర్తయిందని విగ్రహ తరలింపుకు రంగం సిద్ధం చేశామని మే 28న పండుగ వాతావరణంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భారీ విగ్రహ ఆవిష్కరణను నిర్వహిస్తామని చెప్పారు. బేస్మెంట్తో కలిపి 54 అడుగులు ఎత్తు ఉండే ఈ విగ్రహంలో తల భాగం ఐదు అడుగులు, కాళ్ల భాగం ఐదు అడుగులు ఇంకా మొత్తం శరీర భాగం ఎత్తు మాత్రమే 45 అడుగులుగా ఉండనుందని తెలిపారు. ఎటు చూసినా 36 అడుగుల పొడవు వెడల్పులతో వెయ్యి అడుగుల విస్తీర్ణం ఉండే బేస్మెంట్ పైన ఈ విగ్రహాన్ని అమర్చనున్నట్లు పేర్కొన్నారు. రూ.2.3 కోట్ల వ్యయం కానున్న ఈ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులను పొందడంలో మంత్రి చొరవ చూపారని అన్నారు. అవసరమయ్యే నిధులను మంత్రి అజయ్, తానా సభ్యులతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ఎన్నారైలు సహకరిస్తున్నారు అని తెలిపారు.ఈ విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన వారిలో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ , నగర కమ్మ సంఘం అధ్యక్షులు వల్లభినేని రామారావు , గరికపాటి వెంకటేశ్వరరావు ,కార్యదర్శి సరిపూడి సతీష్ ,మంత్రి పీఏ చిరుమామిళ్ల రవి కిరణ్ ,నాయకులు బత్తుల మురళి , పైడిపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## బ్రహ్మా కుమారీస్ బాలల వ్యక్తిత్వ వికాస శిబిరం



**ఖమ్మం, ఏప్రిల్ 27(మనం న్యూస్)** : బ్రహ్మా కుమారీస్ ద్వారా ఏర్పాటు చేయబడిన బాలల వ్యక్తిత్వ వికాస శిబిరం గురువారం బ్రహ్మా కుమారీస్ జిల్లా ఇన్చార్జ్ రాజయోగిని అరుణ ఆధ్వర్యంలో స్థానిక కస్బాబజార్ బ్రాంచిలో ప్రారంభించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత వికాస్ జ్యోతి ప్రజ్వలన చేశారు. 125 మందికి పైగా పిల్లలు పాల్గొన్నారు. మెడిటేషన్, క్రియేటివ్ ఎక్సర్ సైజ్, స్పోకన్ ఇంగ్లీషు, జీవన విలువలు, మంచి అలవాట్లు ఆచరణ గురించి వివరించారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ జీవితంలో చదువు, కెరీర్, కంటే మంచి జీవన విధానం చాలా ముఖ్యం మన్నారు. అది ఈ వయసు నుండి నేర్చుకోవాలంటే ఇదే సరైన సమయం అన్నారు. పిల్లలను పంపిన తల్లి తండ్రుల ప్రోత్సాహం చాలా గొప్పదని ఇక్కడ నేర్చుకున్న విషయాలు భవిష్యత్‌లో ఉపయోగ పడతాయన్నారు. కార్యక్రమంలో బీ.కె. గీత, రాం మోహన్, శ్రీదేవి పాల్గొన్నారు .

## మండలంలో పొంగులేటి పర్యటన

**పాల్వంచ, ఏప్రిల్ 27(మనం న్యూస్)** : మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్వంచ మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని చంద్రాలగూడెం, తుమ్మలగూడెం, రేగులగూడెం, మామిడిగూడెం, కొత్తగుంపు, బంజర, నర్సింహసాగర్, చింతగుంపు, లక్ష్మీదేవిపల్లి, మల్లారం, కొత్తూరు, ఉల్వనూరు, మందెర్కెలపాడు, సారెకల్లు, కారెగట్టు, మొండికట్ట, ప్రభాత్ నగర్ తదితర గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పలు శుభకార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఆపదలో అండగా ఉంటాననే భరోసా ఇస్తూ తన పర్యటనను కొనసాగించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.



## బాలభవన్‌లో విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు

**ఖమ్మం, ఏప్రిల్ 27(మనం న్యూస్)** : జిల్లా కేంద్రం ఖమ్మం ఐ.ఎం .ఏ . హాలు ఎదురుగ ఉన్న బాలభవన్ లో విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాల భవన్ పర్యవేక్షకురాలు రాధా ఒక ప్రకటన తెలిపారు. డ్రాయింగ్, డాన్స్ సెమి క్లాసికల్, జానపదం, సంగీతం, క్రాఫ్ట్, టైలరింగ్ శిక్షణ అందజేస్తామన్నారు. ఐదు నుండి 16 సంవత్సరాల లోపు బాల బాలికలను పాల్గొనవచ్చన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయని చెప్పారు . మే 1వ తేదీ నుంచి క్లాసులు ప్రారంభమవుతాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.